క్లుప్తంగా

బాలకృష్ణకు దళితరత్న అవార్డు


అవార్డు అందుకుంటున్న బాలకృష్ణ

నల్లగొండ టౌన్ : నల్లగొండ మండలంలోని రసూల్‌పురం గ్రామానికి చెందిన చింతపల్లి బాలకృష్ణ దళితరత్న అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జంగ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బోలుమాల శ్యాంకుమార్, జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి చేతుల మీదుగా బాలకృష్ణకు అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, ఏకుల సురేష్, కామళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తేరట్‌పల్లి వాసికి డాక్టరేట్


జనగాం స్వప్న

నల్లగొండ రూరల్ : గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లి గ్రామానికి చెందిన జనగాం స్వప్నకు ఉస్మానియా యూనివర్సిటీ శనివారం డాక్టరేట్ ప్రకటించింది. ఐసీడీఎస్ ఉద్యోగి అయిన స్వప్న చేంజింగ్ స్టేటస్ ఆఫ్ రూరల్ ఉమెన్–ఏ సోషలాజికల్ స్టడీ ఆఫ్ నల్లగొండ జిల్లా అనే అంశంపై ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్వప్నను తల్లిదండ్రులు జేఎంగౌడ్ అనసూయ, గ్రామస్తులు మధుసూదన్‌గౌడ్, ప్రొఫెసర్ గణేష్, తదితరులు అభినందించారు.

యోగాతో మానసిక రుగ్మతలు దూరం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరుణాకర్ గురూజీ


రామగిరి(నల్లగొండ) : యోగా చేయడంతో మానసిక రుగ్మతులు దూరమవుతాయని వైదిక యోగా సభ్యుడు కరుణాకర్ గురూజీ అన్నారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో వైదిక యోగా ఫిట్నెస్ సెంటర్‌లో ఆధ్వర్యంలో ఈనెల 23నుంచి విద్యార్థులకు నిర్వహించనున్న యోగా శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. వివరాలకు 9989982335ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సింగం ప్రవీణ్, వెంకట్, అనిల్, శ్రీనివాస్, చరణ్, పద్మావతి, తేజస్వీని, కవిత, పరుశురామ్, సద్గురు, ప్రమీల, డాక్టర్ సాధ్వి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక


అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని టీఎన్‌జీఓ భవన్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా జొన్నల గడ్డ వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షురాలిగా కె.శశికళ, కార్యదర్శిగా మజ్జిగపు సునీత, కోశాధికారిగా పుట్ట సునీత, ఉపాధ్యక్షులుగా ఎండీ రజియాసుల్తానా, ఎం.శిరీష, వి.సునీత, ఎస్.రజిత, కె.సుధామణి, జాయింట్ సెక్రటరీలుగా ఎండీ ఖుర్షిద్‌బేగం, ఎం.మౌనిక, పి.శారద, బి.భవానీ, వెంకటమ్మతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవన్ కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి జయరావ్, తాలూకా అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి


కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

మునుగోడు : ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17, 18 తేదీల్లో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, మల్లేషం మహేష్, నర్సిరెడ్డి, అరుణ, జయమ్మ, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

అమలుకాని ప్లాస్టిక్ నిషేధం!

- విచ్చలవిడిగా వినియోగిస్తున్న వ్యాపారులు
- పర్యావరణానికి వాటిల్లనున్న పెనుముప్పు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

చండూరు : ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు తీసుకుంటున్న చర్యలు మూన్నాళ్ల ముచ్చటగానే ఉంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ చట్టం తీసుకువచ్చింది. దాన్ని అమలు చేయడం కోసం అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్నిచోట్ల దాడులు నిర్వహించి పాలిథిన్ కవర్లను స్వాధీనం చేసుకుని కేసులు సైతం నమోదు చేశారు. అయితే ఆ తర్వాత అంతా షరామామూలే.. నిషేధంపై అధికారులు పట్టించుకోవడం మానేశారు. చండూరు మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతుంది. చిరువ్యాపారులు నుంచి మొదలుకుంటే ప్రతి వస్తువును ప్లాస్టిక్ కవర్లలో అందజేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చూసిచూడనట్లుగా వ్యహరిస్తున్నారు. ప్రతి ఏడాది ఒక్కరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఒక్కరిద్దరికి జరిమానాలు వేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇదే ఆసరాగా చేసుకున్నా వ్యాపారులు ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెంచేశారు. ప్లాస్టిక్ వినియోగం పెరిగితే పర్యావరణానికి పెను ముప్పు.. భవిష్యత్‌లో అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందనేది ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినవస్తున్నాయి.


చండూరులో మామిడి పండ్లను పాలిథిన్ కవర్లలో అందిస్తున్న చిరు వ్యాపారి

కనిపించని టాస్క్‌ఫోర్స్..

మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు అధికారులు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో మున్సిపల్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఉన్నారు. వారు ప్లాస్టిక్ నిషేధంపై నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంది. ఒక్క షాపులో మొదటి సారి ప్లాస్టిక్ కవర్లు లభిస్తే రూ.5వేలు, రెండోసారి దొరికితే రూ.20వేలు, మరో సారి రూ.లక్ష జరిమానా, ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంది.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం



మున్సిపల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకుంటాం. నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి. మరో సారి వ్యాపారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాం. ప్లాస్టిక్ నిషేధంపై నిరంతరం నిఘా ఉంచి అవగాహన కల్పిస్తాం.
– మొయిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్, చండూరు

మున్సిపల్ శాఖ ఉత్తర్వులు..

2020–2021లో 75మైక్రాన్ల లోపు మందం కలిగిన క్యారీ బ్యాగులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించవద్దని మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారి చేసింది. గత సంవత్సరం (2021–2022)లో 120 మైక్రాన్ల లోపు కలిగిన క్యారీ బ్యాగులపై నిషేధం విధించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్లాస్టిక్‌ను నిషేధించే విధంగా చూడాలని పలు స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి.

పేద ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : పేద ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పేద ముస్లిం మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. సర్వమత సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, ముస్లిం మైనార్టీ ప్రతినిధులు జాఫర్, అమీర్‌పాష, మహ్మద్ అలీ, మోహిజ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.


ముస్లిం మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చెక్కుల పంపిణీ..

పట్టణానికి చెందిన మిర్యాల సత్తమ్మకు రూ.2లక్షలు సీఎం సహాయ నిధి చెక్కు, మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన అబ్బగోని శైలజకు రూ.2.50లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

బాలికలపై వివక్ష తగదు

చండూరు : బాలికల పట్ల వివక్ష చూపకుండా వారిని రక్షిస్తూ చదివించాలని పీసీడీఎస్ సీడీపీఓ కవిత అన్నారు. మండలంలోని బంగారిగడ్డ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావోపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలతో బాలికల పట్ల చిన్నచూపు, వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు సుజాత, శిరీష, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీఓ కవిత

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు


నల్లగొండ రూరల్ : చెన్నారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


చిట్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లింగయ్య

నల్లగొండ రూరల్ : రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సైదులు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తవిటి కృష్ణ, దేప వెంకట్‌రెడ్డి, బకరం వెంకన్న, ఇందిర, మల్లేష్‌గౌడ్, సహదేవ్, పరమేష్, గట్టయ్య, రవిగౌడ్, శంకర్, వెంకన్నయాదవ్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, సరిత, శ్రీలత పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కంచర్ల

కనగల్ : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ఏపీఎం బత్తుల నరహరి శనివారం తెలిపారు.

రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ బోందయ్య, పీఏసీఎస్ డైరెక్టర్‌లు జగిని భిక్షంరెడ్డి, శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, శేఖర్, నర్సింహ, ప్రవీణ్, శివప్రసాద్ పాల్గొన్నారు.


మునుగోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్

మునుగోడు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి, డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకన్న, చండూరు మార్కెట్ వైస్‌చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు జిట్టగొని యాదగిరి, యాదయ్య, సీఈఓ సుఖేందర్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుతో స్నేహభావం పెంపొందుతుంది

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : ఇఫ్తార్ విందుతో స్నేహభావం పెంపొందుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాశవారిగూడెంలోని మసీదులో నిర్వహించిన ఇఫ్తార్‌విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా, హిందు–ముస్లింల ఐక్యతకు మారుపేరుగా నిలుస్తుందన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, కోఆప్షన్ అలీ, మాజీ కో ఆప్షన్ హఫీజ్, అక్రం, నాయకులు బోయపల్లి జానయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

కేతేపల్లి : హిందూ, ముస్లిం మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శనివారం రాత్రి మండలంలోని కొర్లపహాడ్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.



కనగల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ముస్లింలు

కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ.యూసుఫ్‌జానీ, ఎస్‌కే.నాజంఅలీ, జియముద్దీన్, ఎండీ.ఇబ్రహీం, మహ్మద్ యూసఫ్, జాకీర్, హఫీజ్, కాంగ్రెస్ నాయకులు ఎ.మహేందర్‌రెడ్డి, కొట పుల్లయ్య, గుండా జలంధర్‌రెడ్డి, గునగంటి నాగరాజు, సైదులు, శ్రీను, ముత్తయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 4వవార్డులో ఆ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుకన్యశ్రీనివాస్ మాట్లాడుతూ.. వార్డులో మసీదు నిర్మాణం కోసం తనవంతు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకుడు దైద రవీందర్, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కంపసాటి శ్రీనివాస్, ముద్దం విజయ్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.


తిప్పర్తి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి : తెలంగాణలో కుల, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటారని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని కాశివారిగూడెంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌కె హుస్సేన్‌బీ రంజాన్, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, శ్యాంసుందర్, నాగరాజు, శ్రీనివాస్, ఆనంద్, రహీం, పాష, బషీర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


నల్లగొండ రూరల్ : బస్టాండ్‌లో అవగాహన కల్పిస్తున్న ఫైర్ స్టేషన్ అధికారులు

నల్లగొండ రూరల్ : అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని బస్టాండ్‌లో అగ్ని ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ అధికారి నరహరి, డీఎం రాంమోహన్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, పాండరి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడలిలో శనివారం ఫైర్ ఎస్ఐ భీముడు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి రావిరాల అశోక్, ఫైర్‌సిబ్బంది నగేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీబాలవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం


హోమంలో పాల్గొన్న భక్తులు

చిట్యాల : పట్టణ శివారులోని శ్రీ బాలవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాచనం తదితర పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు నల్లగొండకు చెందిన బోంతల శంకర్ నాగరాణి దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు తోర్పునూరి రాధమ్మ, వెంకటేశం, మల్లేశం, నాగమయ్య, అంజయ్య, రామారావు, చెరుపల్లి రఘునాథం, శివ, పవన్‌కుమార్, మహేందర్, సాయివరణ్, రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రణాళికలు తయారు చేయాలి

కనగల్ : స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా పల్లెల్లో స్వచ్ఛతపై ప్రణాళికలు తయారు చేసి గ్రామాలు శుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు బాధ్యతలు తీసుకోవాలని స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ శంకర్‌బాబు, ఎంపీపీ కరీంపాష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, వీఓఏలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్ద ఇంకుడుగుంత ఏర్పాటు చేయించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా రోజు సేకరించాలన్నారు. స్వచ్ఛత ప్రమాణాలపై సోమవారం బోయినపల్లిలో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, ఎంపీఓ ముజవుద్దీన్, సూపరింటెండెంట్ అల్తాఫ్ అహ్మద్, ఏపీఓ సుధాకర్ పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కోఆర్డినేటర్ శంకర్‌బాబు, ఎంపీపీ కరీంపాష

ఎంపీపీ, ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేత

కనగల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఈనెల 28నాటికి రెగ్యులరైజ్ చేయాలని, లేని పక్షంలో సమ్మెకు వెళ్లనున్నట్లు పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కరీంపాష, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డికు సమ్మె నోటీసు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అవార్డులు రావడం పట్ల కార్యదర్శుల పాత్ర ఎంతో ఉందన్నారు. తక్షణమే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.


ఎంపీపీ కరీంపాష, ఎంపీడీఓకు సమ్మె నోటీస్ పత్రాలను అందజేస్తున్న కార్యదర్శులు

ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినం


పూజలు చేస్తున్న భక్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో చెరుకు శ్రీరాములుగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పూజ, అభిషేకం, పడిహారతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిలివేరు వెంకటేష్, పానుగోటి విజయరామారావు, ఆమంచ మల్లేష్, చెన్నకేశవులు, గోపాల్, రఘు, జంగయ్య, మల్లేష్, ప్రవీణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి


కట్టంగూర్ : మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

చిట్యాల : ఆర్యవైశ్య సంఘం సభ్యులు సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పందిరి గీతారమేష్, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు తేరటుపల్లి హన్మంతు, వాసా విద్యాసాగర్, వనితా క్లబ్ అధ్యక్షురాలు వనమా హైమా అరుంధతి, వాసవీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయిమణికంఠ దేవస్థానంలో అయ్యప్పస్వామి విశుపండుగ సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అండర్‌పాసింగ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో పూలస్వామి, బజ్జూరి యాదయ్య, పెందోటి సోమయ్య, సభ్యులు రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్‌శర్మ, రుద్రభట్ల జితేందర్ ఉన్నారు.

జీఎస్టీ నూతన విధానంపై అవగాహన సదస్సు


సమావేశంలో మాట్లాడుతున్న నగేష్

నార్కట్‌పల్లి : దేశంలో చిరువ్యాపారులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిమితిని రూ.20లక్షల నుంచి రూ.40లక్షల పెంచినప్పటికి రాష్ట్రంలో మాత్రం రూ.20లక్షల వరకు పరిమితి ఉందని, జీఎస్టీ నూతన విధానంపై ట్యాక్సీ ప్రాక్టిషనర్లు అవగాహన కలిగిఉండాలి తెలంగాణ ట్యాక్సీ ప్రాక్టిషనర్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగి నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జీఎస్టీపై నూతన విధానంపై ట్యాక్సీ ప్రాక్టిషనర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ అమలైన తర్వాత ప్రభుత్వం రోజుకో విధానాన్ని మార్చడంతో ట్యాక్సీ ప్రాక్టిషనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నిర్వహిస్తున్న నూతన జీఎస్టీ విధానాలపై పూర్తిగా అవగాహన కలిపించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు సుబ్బారావు, రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాస్, సోమేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ, స్వామి, లలిత ప్రసాద్, ప్రవీన్‌కుమార్, శ్రవన్‌కుమార్ ఉన్నారు.

సెర్ప్ ఉద్యోగులు సీఎంకు రుణపడి ఉండాలి

నార్కట్‌పల్లి : ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులను గుర్తించి పేస్కేల్ వర్తింపజేసినందున సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే కృతజ్ఞత సభకు సెర్ప్ సిబ్బంది వెళ్తుండగా పట్టణంలో శనివారం వాహన ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ఉద్యోగులకు సముచిత గౌరవం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, నరహరి, మైసేశ్వర్‌రావు, ప్రభాకర్, వినోద, శ్రీనివాసులు, యాదమ్మ, పద్మ, జీడికల్లు, మట్టయ్య, బాలు, శంకర్, సత్తిరెడ్డి, స్వరూప, రమాదేవి, అహ్మదున్నిసాబేగం, జ్యోతి, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష

కనగల్ : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి నేడు(ఆదివారం)పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజ్యాంగ తెలుగు ప్రతుల విడుదల

నకిరేకల్ : పట్టణంలో యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రతులను తెలుగులో ప్రచురించారు. దీంతో వాటిని శనివారం టీపీసీసీ నేత దైద రవీందర్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, స్వప్న, నాయకులు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, యూసఫ్ పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామశివారులో కిష్టాపురం పీడర్‌ఛానల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మునుగోడు : మండలంలోని కిష్టాపురంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న చేపట్టే మహాధర్నాకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు కోరారు. శనివారం ఆయన మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి గ్రామాల్లో ప్రజలను కలసి మాట్లాడారు. ఆయన వెంట ఇప్పర్తి సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను, యువకులు తదితరులు ఉన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

మర్రిగూడ : మండలానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రిని మర్రిగూడకే కేటాయించాలని యూత్ ఫర్ బెటర్ సొసైటీ సంఘం సభ్యులు శనివారం మండల డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తే ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఆ ఆసుపత్రిని చౌటుప్పల్‌కు తరలించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సొసైటీ అధ్యక్షుడు పగడాల అంజి, మహ్మద్ ఇర్ఫాన్, యూసుఫ్, రఘు, శ్రీకాంత్, శంకర్ పాల్గొన్నారు.

జీఎమ్మార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్ శివారులో గల 65 నంబర్ జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న 50మంది సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ ప్రతినిధి సతీష్, టోల్ మేనేజర్ రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు జీడిమెట్ల దశరథ అనారోగ్యానికి గురై నల్లగొండలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి దశరథకు శనివారం రూ.20వేల ఆర్థికసాయం పంపగా స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహాగౌడ్, కొంపల్లి సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, మాజీ ఎంపీపీ సత్యంగౌడ్, కిష్టాపురం ఎంపీటీసీ సైదులు, చెన్నారెడ్డి, ప్రదీప్, స్వామి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన గంటెకపు గణేష్, ఊట్కూరి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో శనివారం గ్రామంలో చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ సహకారంతో ఆయన ఒక్కో కుటుంబానికి రూ.10వేలతో పాటు 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పున్నంరాజు సత్యనారాయణ, ఆంజనేయులు, నర్సింహ, వెంకటరాములు, విజయ్‌కుమార్, మల్లిఖార్జున్ ఉన్నారు.